క్లుప్తంగా

వాహనాలకు జీపీఎస్, సీసీ కెమెరాలు



సీసీ కెమెరాలతో ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనం

హిరమండలం: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. ఈసారి అడుగు ముందుకేసింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. అక్రమాలను అరికట్టేందుకు మూడు షిఫ్టుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు పర్యవేక్షిస్తున్నాయి. వీరికి కేటాయించిన వాహనాలకు ముందుగానే జీపీఎస్ కనెక్షన్లు ఏర్పాట్లు చేశారు. వాహనాలు ఏ మార్గంలో వెళ్తున్నాయి, ఎక్కడ ఎక్కువ సమయం నిలిచాయనేది ఉన్నతాధికారులు తెలుసుకునేందుకు వీలు కలిగింది. ఇప్పుడు అదే హనాల పైభాగంలో 360 డిగ్రీల సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. తద్వారా ప్రతీ దృశ్యం రికార్డు అవుతుంది. కంట్రోల్ రూమ్‌కు పుటేజీని అనుసంధానం చేశారు. తనిఖీల సమయంలో అక్రమాలు జరగకుండా, నగదుతో వెళ్తూ పట్టుబడినా తప్పించుకోకుండా సీసీ కెమెరాలు ఉపయోగపడుతున్నాయి.

ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్లు అందజేత



మాట్లాడుతున్న ఎంఈఓ రాంబాబు

హిరమండలం: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనున్న ఉద్యోగులు, సిబ్బందికి ఎంఈఓ కె.రాంబాబు సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుగుణంగా ఉద్యోగులందరూ శిక్షణ కార్యక్రమాలకు విధిగా హాజరై, ఎన్నికల నిర్వహణ బాధ్యతలను తెలుసుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావడంలో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.కేశవరావు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు, ఐఆర్టీ ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు, ఐఆర్ఎస్ అధికారి శరవణ్



సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శరవణ్

పాతపట్నం: ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలని, అభ్యర్థులు ఖర్చులు సక్రమంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు, ఐఆర్ఎస్ అధికారి కె.కె.శరవణ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలంలో అకౌంట్ రూమ్‌ను సోమవారం పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియను ఆర్వో ఎం.అప్పారావును అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల కార్యక్రమాలు తెలుసుకుని వారి వ్యక్తి గత ఖాతాలో వ్యయాలను నమోదు చేయాలన్నారు. అనంతరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును పరిశీలించి, పక్కాగా వాహన తనిఖీలు చేపట్టాలన్నారు. ఏఆర్వో ప్రసాదరావు ఉన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ వేణుగోపాలరావు

హిరమండలం: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కొత్తూరు సీఐ వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని కిట్టలపాడు గ్రామంలో ప్రజలతో సోమవారం సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. హిరమండలం ఎస్సై జి.నారాయణస్వామి ఉన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జి.టి.రోడ్డులో ఉన్న రామమందిరం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ దైనందిన క్యాలెండర్‌ను అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు ట్రాఫిక్‌జామ్ శ్రీను గురుస్వామి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ ప్రముఖ్ సింహాద్రి ఫల్గుణరావు, జిల్లా అధ్యక్షుడు లోకనాథం ఆనందరావు, కార్యదర్శి శ్రీరంగం మధుసూదనరావు, హార్దిక టోలి సభ్యులు ఉమామహేశ్వర రెడ్డి, ప్రకండ భజరంగదళ్ సంయోజక్ కుప్పిలి గజపతి, లావేటి అన్నారావు, సీరపు రమణ పాల్గొన్నారు.

చేయూతనిచ్చి.. చేదోడుగా నిలిచి!



- చేతివృత్తిదారులకు అండగా జగనన్న చేదోడు పథకం
- ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నాలుగేళ్లలో రూ.40 వేలు జమ
- జిల్లాలో 15,059 మందికి రూ.15.09 కోట్ల మేర లబ్ధి
- ఆనందంలో రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లు



పాతపట్నం: ఏళ్ల తరబడి ఆదరణకు నోచుకోని చేతి వృత్తిదారుల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతోంది. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన సమయంలో రెండేళ్లు కరోనాతో వివిధ ప్రాంతాల్లో కర్ఫ్యూ, లాక్‌డౌన్‌తో జనజీవనం స్తంభించిన సందర్భంలోనూ నిరాటంకంగా సాయం అందిస్తూ ఆసరాగా నిలిచింది. 2020 జూన్ 10న జగనన్న చేదోడు పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల్లో జిల్లాలో 15,059 మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో రూ.15,059 కోట్లు జమ చేసింది. రజకులు వారి కుల వృత్తికి అవసమైన డ్రమ్ములు, ఇస్త్రీ పెట్టెలు, బొగ్గులు తదితర సామగ్రి.. టైలర్లు, నాయీ బ్రాహ్మణులు వారికి అవసరమైన మెటీరియల్‌ను కొనుగోలు చేసి ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

కేటగిరీ	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
రజకులు	6,398	రూ.6,39,08.000
నాయీ బ్రాహ్మణులు	2,710	రూ.2.71,00.000
టైలర్లు	5,956	రూ.5,95,06,000

నియోజకవర్గాల వారీగా...

నియోజకవర్గం	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
ఆమదాలవలస	2,210	రూ.2,21,10,000
నరసన్నపేట	2,172	2,17,02,000
పలాస	1,340	1,34,00,000
ఇచ్ఛాపురం	1,610	1,61,00,000
ఎచ్చెర్ల	2,210	2,21,00,000
పాతపట్నం	1,590	1,59,00,000
టెక్కలి	1,808	1,80,08,000
శ్రీకాకుళం	2,235	2,23,05,000

పెట్టుబడి సమస్య తీరింది



గతంలో పండగ సమయంలో టైలరింగ్ సామగ్రి, ఇతర మిషనరీ కొనుగోలుకి పెట్టుబడి సమస్యలు ఉండేవి. అప్పులు తీసుకుని చేసే వాళ్లం. జగనన్న చేదోడుతో పెట్టుబడి సమస్య తీరింది. నాలుగేళ్ల ఏటారూ.10 వేలు నా బ్యాంకు ఖాతాలో పడుతోంది.
– మీసాల సింహాచలం, టైలర్, చాపర గ్రామం, మెళియాపుట్టి మండలం

వృత్తికి ప్రాణం పోశారు



నేను పాతపట్నంలో సెలూన్ షాపు నడుపుతున్నారు. నాయీ బ్రాహ్మణులు వృత్తిని వీడి చాలా మంది ఇతర పనులకు వెళ్తుతున్నారు. ఇలాంటి సమయంలో నాలుగేళ్లుగా అందిస్తున్న చేదోడు సాయం ఎంతో మేలు చేస్తోంది.
– మల్లెడ మురళీ, సీతారాంపల్లి, పాతపట్నం మండలం

ఆనందంగా ఉంది..



పాతపట్నం బస్‌స్టాండ్ వద్ద లాండ్రీ షాపు పెట్టి జీవనం చేస్తున్నాను. రజకులకు మదుపులకు ఇబ్బంది లేకుండా సీఎం చూసుకుంటున్నారు. ఏడాదికి రూ.10 ఖాతాలో జమవుతున్నాయి.
–గొరుశెట్టి సోమేష్, శివశంకర్ కాలనీ-4, పాతపట్నం

ఆ పాపం చంద్రబాబు, పవన్‌లదే..



మాట్లాడుతున్న చింతాడ సూర్యనారాయణ

కొత్తూరు: అవ్వాతాతలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పింఛన్ లబ్దిదారుల పాపం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌క్ తగులుతుందని కొత్తూరు పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని గులివిందలపేటలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామ వలంటీర్ల ద్వారా సక్రమంగా పింఛన్లు పంపిణీ చేస్తున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారన్నారు. దీంతో వలంటీర్లను పంపిణీ నుంచి తప్పించారన్నారు. మే, జూన్ నెలల పింఛన్‌లు 80 శాతం బ్యాంకు ఖాతాలకు, 20 శాతం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. బ్యాంకు ఖాతాకు జమ చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తూరు, కురిగాం, నివగాం బ్యాంకులకు వెళ్లి పింఛన్లు తీసుకోవాల్సిన దుస్థితి నెలకొనుందన్నారు. ఈ సర్పంచ్ యర్లంకి ధర్మారావు, గందవరపు నాగేంద్ర, శంకం వరహాలింగం పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ భాస్కరరావు

మెళియాపుట్టి: ఉపాధి పనుల్లో నిర్దిష్ట వేతనం లభించేలా ఉదయం 6 గంటలకే పనులు మొదలుపెట్టి, 10.30 లోపలే ముగించాలని, కొలతల ప్రకారం పనులు చేయాలని ఎంపీడీఓ జి.భాస్కరరావు అన్నారు. మండలంలోని పరశురాంపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సోమవారం పరిశీలించారు. రెండుపూటలా పనులు చేయడం ద్వారా నిర్దిష్ట వేతనం లభిస్తుందని, సమయపాలన పాటించడం తప్పనిసరి అని, ఎండల తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. మేట్లు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి



కంచిక చెరువు వద్ద ఉపాధి పనులను పరిశీలిస్తున్న పడాల లక్ష్మణరావు

కొత్తూరు: మండల కేంద్రంలోని కంచిక చెరువు వద్ద చేపట్టిన ఉపాధి పనులను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పడాల లక్ష్మణరావు సోమవారం పరిశీలించారు. పనులు ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని వేతనదారులకు సూచించారు. పనులు నాణ్యతగా ఉండాలన్నారు. ప్రభుత్వం రోజుకు నిర్ణయించిన రూ.300 వేతనం వచ్చేలా పనులు చేయాలన్నారు. జాబ్‌కార్డుదారులందరికీ పనులు కల్పిస్తామన్నారు.

నిర్మానుష్యం



నిర్మానుష్యంగా కనిపిస్తున్న పాలకొండ రహదారి

కొత్తూరు: ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రధాన రోడ్లన్నీ సోమవారం నిర్మానుష్యంగా కనిపించాయి. ఉదయం పది గంటలకే బయటకు పనులపై వెళ్లిన వారు ఇళ్లకు చేరిపోవడంతో రోడ్లన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. గత 15 రోజులుగా కొత్తూరులో 42 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

పాతపట్నంలో పది మంది పోటీ

ఎల్.ఎన్.పేట: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పాతపట్నం నియోజకవర్గం నుంచి 13 మంది అభ్యర్థులు ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ కోసం నామినేషన్లు వేయగా పది మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. సోమవారం నామినేషన్ల ఉపసహారణ అనంతరం పది మంది పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అప్పారావు తెలిపారు. వీరిలో గతంలో పాతపట్నం, శ్రీకాకుళం నియోజకవర్గాల్లో పోటీ చేసిన వారితోపాటు కొత్తగా పోటీలో నిలిచిన వారు ఉన్నారు. రెడ్డి శాంతి (వైఎస్సార్‌సీపీ, ఫ్యాన్), మామిడి గోవిందరావు (టీడీపీ, సైకిల్), కొప్పురోతు వెంకటరావు (కాంగ్రెస్, హస్తం) బొడ్డేపల్లి కృష్ణారావు (బీఎస్పీ, ఏనుగు), గొల్ల తిరుపతిరావు (జై భారత్ నేషనల్ పార్టీ, బ్యాటరీ టార్చ్), జన్ని సంజీవరావు (గోండ్వాన దండకారణ్య పార్టీ, మ్యాన్ బ్లోయింగ్ తుర్హ), ఆసపన్న శంకరరావు, (ఇండిపెండెంట్, గ్రీన్ చిల్లి), కొయ్యాన గోవిందరావు (ఇంటిపెండెంట్, సితార్), బగ్గు కృష్ణ (ఇండిపెండెంట్, సిజర్), రాజాన మోహనరావు (ఇండిపెండెంట్, స్టూల్) పోటీ చేస్తున్నారు.

ఆమదాలవలస బరిలో 13 మంది అభ్యర్థులు

ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గంలో మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 13 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం నవీన్ సోమవారం తెలిపారు. మొత్తం 19 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించడం జరిగిందన్నారు. మిగిలిన 16 మంది అభ్యర్థుల్లో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు విత్‌డ్రా చేసుకున్నట్లు పేర్కొన్నారు. తమ్మినేని సీతారాం (వైఎస్సార్‌సీపీ, ఫ్యాన్), కూన రవికుమార్ (టీడీపీ, సైకిల్), సనపల అన్నాజీరావు (కాంగ్రెస్, హస్తం), లాన సోమేశ్వరరావు (బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ, ఏనుగు), గురుగు రేవతి (జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక, గ్యాస్ సిలిండర్), బురిడీ గౌరీశంకర్ (జై భారత్ నేషనల్ పార్టీ, బ్యాటరీ టార్చ్), ముద్దాడ మధుసూదన రావు (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, ఫ్లూట్), చేపేన శ్రీనివాసరావు (భారత చైతన్య యువజన పార్టీ, గన్ని కిషన్), సువ్వారి గాంధీ (స్వతంత్ర అభ్యర్థి, గ్యాస్‌స్టవ్), గణపతి జగదీశ్వరరావు (స్వతంత్ర అభ్యర్థి, గాజు గ్లాస్), ముద్దాడ రాంబుజ్జి (స్వతంత్ర అభ్యర్థి, విద్యుత్ స్తంభం), లోలుగు వెంకట రాజశేఖర్ (స్వతంత్ర అభ్యర్థి, ఉంగరం), సనపల సురేష్ కుమార్ (స్వతంత్ర అభ్యర్థి, టీవీ రిమోట్) బరిలో ఉన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



మెళియాపుట్టి: కొసమాల పెద్దవీధిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి

ఆమదాలవలస: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో గల తిమ్మాపురం, జగ్గుశాస్త్రులపేట గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పొందూరు: మండలంలోని కింతలి, కనిమెట్ట, రామదాసుపురం గ్రామాల్లో ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేయాలని కోరారు. రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు(రామారావు) పాల్గొన్నారు.

హిరమండలం: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నను గెలిపించుకుందామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. మండలంలోని నౌగూడ, కొండరాగోలు, గులుమూరు గ్రామాల వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పాతపట్నం ఎమ్మెల్యేగా తనను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

మెళియాపుట్టి: లెక్కకు మించి సంక్షేమ పథకాలు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కొసమాల, వసుంధర తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఆమదాలవలస రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటేనే సంక్షేమం పారదర్శకంగా ప్రజలకు అందుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో దూసిపేటలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

సరుబుజ్జిలి: ఆమదాలవలస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ కోరారు. పాలవలస పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు కోరారు. మండలంలో దూసి, దూసి ఆర్ఎస్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్, రాజీవ్ నగర్, ట్యాంక్ వీధిలో పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఉషారాణి, పార్టీ నాయకులు ప్రచారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

బూర్జ: మండలంలోని వావాం, ఉప్వపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యేగా తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

కొత్తూరు: మండలంలోని మాతల, పెనుగోటివాడ గ్రామాల్లో పాతటప్నం ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ ప్రచారం నిర్వహించారు. పాతపట్నం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.



బూర్జ: ఉవ్వపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: నౌగుడలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: దూసిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తమ్మినేని శ్రీరామ్మూర్తి, బెండి గోవిందరావు



ఆమదాలవలస: తిమ్మాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పొందూరు: కనిమెట్టలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం, పేరాడ తిలక్



పొందూరు: కనిమెట్టలో తమ్మినేని సీతారాం నిర్వహించిన రోడ్షులో పాల్గొన్న పార్టీ శ్రేణులు



ఆమదాలవలస రూరల్: దూసిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్



పాతపట్నం: నేతాజీనగర్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న రెడ్డి ఓం శ్రీకష్ణ, జెడ్పీటీసీ ఉషారాణి



కొత్తూరు: పెనుగోటివాడలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ



ఆమదాలవలస: తిమ్మాపురంలో మాట్లాడుతున్న తమ్మినేని సీతారాం



సరుబుజ్జిలి: పాలవలసలో ప్రచారం చేస్తున్న చిరంజీవినాగ్



మెళియాపుట్టి: వసుంధరలో డ్యాన్స్ చేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు